## ఈనెల 27న మేడ్చల్ డిపో నుండి ప్రముఖ ఆలయాలకు ప్రత్యేక బస్సు

**మేడ్చల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
మేడ్చల్ బస్‌డిపో నుండి ప్రముఖ ఆలయాలకు ఈనెల 27న ప్రత్యేకబస్సును ఏర్పాటుచేసినట్లు డిపో మేనేజర్ సుధాకర్ ఒప్రకటనలో పేర్కొన్నారు. మేడ్చల్ ప్రజలకు తక్కువచార్జీతో ఒకరోజు పలు దేవ స్థానాలు చూపించాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేకబస్సును ఏర్పాటుచేశామని, పెద్దలకు రూ.500లు, పిల్లల కు రూ.300ల చార్జీ ఉంటుందని తెలిపారు. ఆదివారం ఉదయం 7గంటలకు డిపో నుండి బస్సు బయలుదేరి 7:30గంటలకు బ్రిదినాథ్ దేవాలయం, 8గంటలకు వర్గల్ సరస్వతి దేవాలయం, 11.30 గంటలకు కొమురవెల్లి దేవస్థానం, మధ్యాహ్నం 2గంటలకు అల్యాబాద్‌లోని రత్నాలయం, 3:15కు చీర్యాల్‌లోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయం సాయంత్రం 5:15కు భువనగిరిలోని స్వర్ణగిరికి వెళ్లి తిరిగి రాత్రి 8గంటలకు మేడ్చల్ డిపోకు చేరుకుంటుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మేడ్చల్ ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## రాజీవ్ యువవికాసం పథకం అమలుకోసం చర్యలు

-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
రాజీవ్ యువవికాసం పథకం అమలు కోసం సంబంధిత అధికారులు, బ్యాంకర్లు తగుచర్యలు తీసు కోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాజీవ్ యువవికాసం పథకం అమలు లబ్దిదారుల గుర్తింపు కోసం సమీక్షా సమావేశం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా మాట్లాడుతూ రాజీవ్ యువవికాసం పథకం అమలుకు బ్యాంకర్లు, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని అన్నిబ్యాంకర్లను మంజూరు కోసం, అదేవిధంగా రాజీవ్ యువవికాసం పథకం అమలుకు లబ్దిదారుల ఎంపికకోసం స్థిరత్వాన్ని విజయవంతంగా పూర్తిచేయాలన్నారు. బ్యాంకర్లతో, జిల్లా అధికారుల సమన్వయంతో అమలుకు తగుచర్యలు తీసుకోవాలన్నారు. సమీక్షాసమావేశంలో జిల్లా అధికా రులు డిఆర్‌డిఓ సాంబశివరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాబు మోసెస్, బిసి సంక్షేమ అధికారి ఝాన్సీ రాణి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కాంతమ్మ, గిరిజన సంక్షేమ అధికారి వినోద్‌కుమార్, లీడ్ జిల్లా మేనేజర్ (ఎల్‌డిఎం) శివప్రసాద్, జిల్లాలోని బ్యాంకుల కంట్రోలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై అపీల్ చేసుకునే హక్కు ప్రతి రైతుకు ఉంది

జిల్లా కలెక్టర్ గౌతం

**కీసర, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
భూభారతిలో సమస్యలపై అపీల్‌చేసుకునే హక్కు ప్రతి ఒక్క రైతుకు ఉందని మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ గౌతం అన్నారు. గురువారం దమ్మాయి గూడపరిధిలోనిచీర్యాలగ్రామంలోని జయమోహన్ గార్డెన్స్‌లో భూభారతిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ భూభారతిపై వచ్చే ప్రతిసమస్యను పరి ష్కరించే అధికారం రెవెన్యూ అధికారులకు ఈ చట్టంలో కల్పించిందన్నారు. రైతుల సమస్యలకు పరిష్కారం తెలుపుతూ త్వరలోనే ప్రతి గ్రామంలో తహసీల్దారు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఆ సదస్సులో మీవ్యక్తిగత భూసమస్యలకు సంబంధించిన అప్లి కేషన్లు ఇస్తే అన్నిసమస్యలను పరిష్కరిస్తారని తెలి పారు. పాసు బుక్కులు రానివారికి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వడం అలాగే పాసుబుక్కులలో తప్పు లను సవరించడం ఈ భూభారతి చట్టంద్వారా చేయవచ్చని తప్పనిసరిగా రైతుల సమస్యలను తీరుస్తామని అన్నారు. రైతులు కోరుకుంటే సర్వే యర్ల ద్వారా సర్వే చేయించి భౌతిక సరిహద్దుతో చేయించిన ల్యాండుమ్యాపులను ప్రభుత్వ సర్వే యర్లు మళ్లీ వేలిడేట్ చేసిన తరువాతే మీకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో ల్యాండ్ మ్యాపులు వస్తాయని దీనివల్ల ఎవరికి నష్టంజరుగకుండా పక డ్బందిగా మీ భూసరిహద్దులు ఉంటాయని అది కూడా రైతు ఒప్పుకుంటేనే భూ సర్వే చేస్తామని తెలిపారు. ధరణివల్ల పిఓబి సమస్యలు చాలా ఉన్నాయని భూభారతి చట్టంలో పిఓబి రద్దుచేసే అధికారం కల్పించడం జరిగిందన్నారు. ఈ భూ భారతి చట్టంలో ప్రతి సంవత్సరం డిసెంబరు 31న ఆసంవత్సరంలో జరిగిన మార్పులుచేర్పు లలో ఆన్‌లైన్‌లో ప్రింట్ తీసి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులలో ప్రదర్శిస్తారని అందువల్ల మీ కందరికి మీభూముల రికార్డుల వివరాలు తప్పక తెలుస్తాయని వివరించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈనూతన ఆర్‌ఓఆర్ చట్టాన్ని తెచ్చిందని ధరణి స్థానంలో కొత్తగా భూభారతి వ్యవస్థను అమలుచేస్తున్నట్లు తెలిపారు. భూభా రతి 2025 చట్టంలో 23సెక్షన్లు, 18నిబంధనలు ఉన్నాయని తెలిపారు. భూసమస్యల పరిష్కా రానికి రెండు అంచెల అప్పీలు వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైనమార్గం కల్పిస్తోందని తెలిపారు.



భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతం

ఇంటిస్థలాలు, అబాది, వ్యవసాయేతర భూము లకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతోపాటు భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయసహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సద స్సులో కీసర ఆర్‌డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, జిల్లా అగ్రికల్చర్ మార్కెట్‌కమిటీ చైర్మన్ నర్సిం హులు, జిల్లా గ్రంథాలయ సంస్థ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కీసర తహసీల్దార్ అశోక్‌కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలను సందర్శించిన టిజిఎస్‌డబ్ల్యుఆర్‌ఇఎస్ కార్యదర్శి

-పాల్గొన్న జిల్లా అదనపుకలెక్టర్ రాధికాగుప్తా



కళాశాలసందర్శనలో రాష్ట్రకార్యదర్శి అలగు వర్షిణి, పాల్గొన్న జిల్లాఅదనపు కలెక్టర్ రాధికాగుప్తా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
మేడ్చల్ జిల్లా బాచుపల్లిలోని జగద్గిరిగుట్టలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ (గురుకుల) బాలికల డిగ్రీ కళాశాలను, గురుకుల పాఠశాలను టిజిఎస్‌డబ్ల్యుఆర్‌ఇఎస్ రాష్ట్ర కార్యదర్శి అలగు వర్షిణి సందర్శించారు. ఆమెతోపాటు మేడ్చల్ జిల్లా అదనపుకలెక్టర్ రాధికాగుప్తా పాల్గొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా బాచుపల్లి మండల పరిధిలోని జగద్గిరిగుట్టలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాలను, గురుకుల పాఠశాలలను ఆమె సందర్శించి స్థితిగతులను తెలుసుకున్నారు. ఆ కళాశాలలో జరుగుతున్న భౌతిక పురోగతిని సమీక్షించటానికి, పక్కనే ఉన్న డంప్‌యార్డు ప్రభావాన్ని పరిశీలించి అంచనా వేయటానికి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తాతో కలిసి పర్యటించారు. కళాశాల, పాఠశాల గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో వారితోపాటు పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొందుర్గులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొందుర్గు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి రైతులకు అన్ని విధాలుగా చేయూతనందిస్తున్నామని, తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం స్థానిక సింగిల్‌విండో ఆవరణలో విండో చైర్మన్ చిట్టెం దామోదర్‌రెడ్డితో కలిసి వరి కొనుగోలుకేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయరంగానికి అవసరమైన అన్ని యాంత్రిక పనిముట్లపై సబ్సిడీ ఇస్తున్నామని, వరి, మొక్కజొన్న, కందులకు గిట్టుబాటు ధర కల్పించామన్నారు. సన్నవడ్లకు గిట్టుబాటుధరతోపాటు బోనస్‌కల్పించిన ప్రభుత్వం తమదే నన్నారు. రానున్న వర్షాకాలంలో విద్యుత్‌సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందు జాగ్రత చర్యగా నియోజకవర్గానికి 300 ట్రాన్స్‌ఫార్మర్లు, 3వేల స్తంభాలు, 91 కిలోమీటర్‌మేర సరిపడే కేబుల్‌వైర్లను, అదేవిధంగా 8కెవి, 5కెవి సామర్థ్యంగల ట్రాన్స్ ఫార్మర్‌లను మంజూరు చేయించానని, 15రోజుల్లో సిబ్బంది పనులు ప్రారంభిస్తారని, రైతులు వారికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. విద్యుత్‌సరఫరాలో ఎలాంటి ఆటంకంకలగకుండా చర్యలుతీసుకోవాలని సంబం ధితశాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ అధ్య క్షుడు కృష్ణారెడ్డి, సింగిల్‌విండో సిఈవో మహమూద్ షరీఫ్, నాయకులు పురుషోత్తంరెడ్డి, జితేం దర్‌రెడ్డి, బొరిగె నరేందర్, మల్లేష్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, బ్యాగరి రవి, రైతులు పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణానికి అధిక నిధులు మంజూరు

-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



రహదారి నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
జిల్లాలో అధిక నిధులు మంజూరు చేసి రహదారుల పనులు చేపడతామని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ మండలం మదన్‌పల్లి వద్ద రూ.4.45 కోట్లతో కొత్తగడి నుండి బంట్వారం వరకు చేపట్టే పునర్నిర్మాణప నులకు స్పీకర్ శంకుస్థాపన చేశారు. తదనంతరం రూ.1.81 కోట్లవ్యయంతో అనంతగిరిగుట్ట నందివిగ్రహం వరకు నిర్మించిన సిసి రోడ్డు ను స్పీకర్ ప్రారంభించారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మెరుగైన రవాణా సౌకర్య వసతులు కల్పించేందుకు ఎన్ని నిధులైనా వెచ్చిస్తామన్నారు. ముఖ్యమైన రవాణా రహదారులతోపాటు గ్రామాల్లో సిసిరోడ్ల ఏర్పాట్లకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని స్పీకర్ తెలిపారు. అనంతరం అటవీశాఖ అతిథిగృహ ఆవరణలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపడుతున్న 4కాటేజ్‌ల ు స్పీకర్ పరిశీలించారు. ఇందులో భాగంగా అనంతగిరిగుట్ట రహదారిలో స్పీకర్ చెట్ల ునాటారు. కార్యక్రమంలో అదనపుకలెక్టర్ సుధీర్, జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిసిఎంఎస్ డైరెక్టర్ కిషన్‌నాయక్, ఆర్‌అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ శ్రీధర్‌రెడ్డి, ఎంపిడివో వినయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## పార్క్ సుందరీకరణ పనుల పరిశీలన



కొడంగల్ లాహోటీ కాలనీలో పార్క్‌ను పరిశీలిస్తున్న తిరుపతిరెడ్డి

**కొడంగల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
కొడంగల్ మున్సిపల్‌పరిధిలోని లాహోటీకాలనీలో నిర్మాణంలో ఉన్న పార్క్ సుందరీకరణ పను లను కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి పరిశీలించారు. గురువారం కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, కొడంగల్ నయ్యూంలతో కలిసి పార్క్ సుందరీకరణ పనులను పరిశీలించారు. సుందరీకరణ పనులు ఆకర్ష ణీయంగా ఉండేలాచూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పట్టణప్రజలు సేదతీరేందుకు ఉపయోగపడేలా అహ్లాద కరమైన వాతావరణం ఉండేలా అన్నిచర్యలు తీసుకోవాలని అన్నారు. ఈసందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్యగౌడ్, పిఏసిఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, కృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

## సమాజంలో ఆత్మ గౌరవాన్ని ఇచ్చేదే భూమి

-శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్



మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
భూమి అంటే ఆదాయాన్ని ఇచ్చే వనరే కాదు అది సమా జంలో ఆత్మగౌరవాన్ని ఇచ్చేదని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు.గురువారం వికారాబాద్‌పట్టణకేంద్రం లోని అంబేద్కర్‌భవనంలో భూభారతి నూతన ఆర్‌ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల శ్రేయస్సు కోసం తెలంగాణరాష్ట్ర ప్రజాప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతిచట్టం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూ భారతిచట్టంతో రైతులతో పాటుగా భూములు కొనుగోలు చేసే వారందరికి మేలుజరుగుతుందన్నారు. కొత్తచట్టంద్వారా వార సత్వ, ప్రభుత్వ, అటవీ, సాగునీటిశాఖ, అసైన్డ్‌భూమి, దేవా దాయశాఖ భూములు అనేది స్పష్టంగా తెలుస్తుందని స్పీకర్ తెలిపారు. ప్రజాప్రభుత్వానికి ప్రజల ప్రయోజనాలు ముఖ్య మని ఆయన అన్నారు. ధరణిలో ఉన్న లోపాలు గుర్తించిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తానని హామీ ఇచ్చి, అన్నమాటకు కట్టుబడి మాట ను నిలబెట్టుకుని ఇప్పుడు రైతులమేలు కోసం భూభారతిని తెచ్చారని తెలిపారు. రైతుబిడ్డకు మాత్రమే రైతుల కష్టాలు తెలుస్తాయని ఆయన అన్నారు. భూభారతి అమలుతో రైతు లతోపాటుగా భూమి ఉన్న వారందరికీ మేలు జరుగుతుందని, భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్పీకర్ తెలిపారు. భూమికి సంబంధించిన సమస్త సమాచారం అందు బాటులో ఉంటుందని భూముల అమ్మకాలు, కొనుగోలు సుల భంగా జరుగుతాయని తెలిపారు. సామాన ్యులకు కూడా అర్థమయ్యేవిధంగా సరళంగా డిజైన్ చేయడం జరిగిందని, రెవెన్యూఅధికారులు మీకు అందుబాటులో ఉంటూ సహాయం చేస్తారన్నారు. రెవెన్యూ అధికారులకు క్షేత్రస్థాయిలో విచారణ చేసి అసలైన పట్టాదారులకే పట్టా పాస్‌పుస్తకాలు ఇవ్వాలని సూచించారు. అన్నదాతల మేలుకోసం తెచ్చిన భూభారతి చట్టాన్ని అధికారులు సక్రమంగా అమలు చేయాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి భూసమస్యలున్నప్పటికీ కోర్టులను ఆశ్రయించకుండా సమస్యలు పరిష్కరించేవెసులుబాటు భూభారతిచట్టం తీసుకు వచ్చిందని అన్నారు. భూసమస్యల సత్వర పరిష్కారానికి ఈ చట్టం ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు. రిజిస్ట్రేషన్, సాదా బైనామా, సీలింగ్, అసైన్మెంట్, వారసత్వ భూముల పరిష్కారంతోపాటు మార్పులు చేసుకునే అవకాశం భూభారతిలో ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపుకలెక్టర్ సుధీర్, డిసిఎంఎస్ డైరెక్టర్ కిషన్‌నాయక్, ఆర్డీఓ వాసుచంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, స్థానిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో రైతుల సమస్యలు పరిష్కారం

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి
ఎమ్మెల్యే కాలే యాదయ్య



అవగాహనసదస్సులో రంగారెడ్డిజిల్లాకలెక్టర్ సి.నారాయణరెడ్డి

**షాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
భూభారతి 2025 నూతన ఆర్‌ఓఆర్ చట్టం భూవివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.గురువారం షాబాద్‌లో స్టార్‌గార్డెన్ లో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుంటి మధుసూదన్‌రెడ్డిలతో కలిసి భూభారతి చట్టంపై రైతులకు అవగాహనసదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ,ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు, వివాదాలకు తావులేకుండా రైతుల భూములపై వారికి పూర్తియాజమాన్యహక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేకఅంశాలతో నూతన ఆర్‌ఓఆర్‌చట్టాన్ని తెచ్చిం దని ధరణిస్థానంలో కొత్తగా భూభారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లుతెలిపారు.కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, సర్దా నగర్ ఏఎంసిచైర్మెన్ పీసరి సురేందర్‌రెడ్డి,గుడిమల్కాపూర్ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ కావలి చంద్రశేకర్, తహసీల్దార్ అన్వర్,ఎంపిడివోఅపర్ణ,డిప్యూటీతహసీల్దార్‌మధు,ఏఎంసి డైరె క్టర్లుఅక్తర్‌పాషా,వెంకట్‌రెడ్డి,మాజిఎంపిటిసిలురవీందర్ వెంకట్ రెడ్డి,చెన్నయ,అశోక్,మాజిసర్పంచ్‌లుప్రతాప్‌రెడ్డి, రవీందర్ నాయక్‌శ్రీనివాస్‌గౌడ్,జంగయ్య,లింగం,నర్సింహులు,నాయ కులురాంరెడ్డి,చేవెళ్లస్వామి,అశ్వక్‌ఆలీ,చంద్రయ్య,ప్రభాకర్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు

ఈ నెల 26న స్వామివారి తిరుకళ్యాణం: ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ



గర్భాలయంలో కొలువుతీరిన లక్ష్మీనృసింహస్వామి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ

**కీసర, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
నగరానికి అతిచేరువలో చుట్టూ పచ్చనిపొలాల మధ్య అంద మైన శిల్పకళాకృతులతో భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లు తున్న చీర్యాల సంకల్పసిద్ధి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయం నగరానికి 30కిలోమీటర్ల దూరంలో దమ్మాయిగూడ మున్సి పాలిటీ పరిధిలోని చీర్యాల గ్రామంలో ఉంది. నేటి నుండి ఈ నెల 27వ తేదీవరకు 17వవార్షిక బ్రహ్మోత్సవాలు జరుగను న్నాయి. బ్రహ్మోత్సవాలకు లక్షకుపైగా భక్తులు స్వామివారి దర్శనానికివిచ్చేస్తారన్న అంచనాతో అందుకుతగ్గట్టుగా దేవ స్థానంవారు అన్నిఏర్పాట్లు పూర్తిచేశారు. 2008వ సంవత్స రంలో దాతలసహాయంతో ఆలయనిర్మాణంచేపట్టారు. ఎడమ తొడమీద లక్ష్మీదేవితోఉన్నస్వామివారి విగ్రహన్ని ప్రతిష్ఠిం చారు. ఇక్కడ దర్శనానంతరం తీర్థప్రసాదాలు స్వీకరించాక స్వామిచేతిలోని కర్రతో భక్తులవీపుమీద కొట్టడం ఆనవాయితీ. ఇలాచేస్తే మేలు జరుగుతుందని భక్తుల నమ్మకం.

**ఆలయనిర్మాణం.. ఓ భగీరథ ప్రయత్నం..**
భగీరధుడు గంగమ్మను దివినుండి భువికి తెచ్చినట్లుగా మల్లారపులక్ష్మీనారాయణ అంచలంచలమైన భక్తితో, ఉపాసనా బలంతో ఆస్వామిని చీర్యాలకు రప్పించారు.

**ఆలయంలో నేటి పూజా కార్యక్రమాలు..**
వార్షికోత్సవాలలోమొదటిరోజు గురువారం సాయంత్రం5గంట లకు స్వామికి ఉత్సవప్రారంభ స్నపనము నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం(ఊరేగింపుసేవ) జరుగుతుంది. బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా అన్ని ఏర్పాట్లుచేశామని ఆలయచైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ తెలిపారు. భక్తులకు ఉదయం అల్పాహారం, భోజ నాలు, అపోలోహాస్పిటల్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితవైద్య శిబిరం, సోలీస్‌ఐకేర్ ఆధ్వర్యంలో మజ్జిగపంపిణి చేయనున్నారు. 100మంది వాలంటీర్లు భక్తులకు సేవలు అందించనున్నారు.

## ప్రియుడితో కలిసి భర్తకు చెక్..!

-అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని హత్య
-ఇద్దరు అరెస్టు, ఆటో, వేటకొడవలి సీజ్
-వివరాలు వెల్లడించిన ఏసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి



కేసు వివరాలు వెల్లడిస్తున్న షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి

**షాద్‌నగర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
తమ అక్రమసంబంధానికి అడ్డు తగులుతున్నాడని సొంత భర్తనే ప్రియుడితో కలిసి దారుణంగా హత్యచేసిన సంఘటన సంచలనం రేకెత్తించింది. భర్తను హతమార్చి చివరకుతానే పోలీసులకు కనిపించడంలేదని ఫిర్యాదుచేసి పోలీసు లకుసైతం ట్విస్ట్ ఇచ్చింది. షాద్‌నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్‌సిహెచ్ రంగస్వామి తెలిపిన కథనంప్రకారం వివరాలు..ఫరూఖ్‌నగర్ మండలం చిన్నచిల్కమర్రిగ్రామానికిచెందిన ముద్దనోళ్ల ఎరుకలి మౌనిక తనభర్త ఎరుకలి యాదయ్య(32) గత ఫిబ్రవరి19వ తేదీన కనిపించడం లేదంటూ షాద్‌నగర్‌పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది.పట్టణ సిఐ విజయ్‌కుమార్ ఎఫ్‌ఐ ఆర్ నెం.205/2025ప్రకారం కేసునమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు శంషాబాద్ అడిషనల్ డిసిపి రామ్‌కుమార్, స్థానిక ఏసిపి ఎన్‌సిహెచ్‌రంగస్వామి ఆధ్వర్యంలో పట్టణ సిఐ విజయ్‌కుమార్, ఎస్‌ఐ సుశీల, హెడ్‌కానిస్టేబుల్ విజయభాస్కర్, సిబ్బంది సువర్ణ, నరేందర్, రాజేష్, కరుణాకర్‌ల బృందం ఈకేసులో విచారణ మొదలుపెట్టినట్లు ఏసిపి రంగస్వామి తెలిపారు. అయితే ఈకేసులో ఎరుకలి మౌనికకు ఫరూఖ్‌నగర్ మండలం కందివనంగ్రామానికిచెందిన ఎరుకలి అశోక్(ఆటోడ్రైవర్)తో అక్రమ సంబంధం సాగుతోంది. 8సంవత్సరాలక్రితం ఎరుకలి మౌనికతో యాదయ్యకు వివాహం జరిగింది. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారని, మృతుడు కూలీపని చేసుకుంటూ వచ్చిన డబ్బులతో మందు తాగుతూ ఇంటి అవసరాలకు డబ్బులు ఇవ్వకుండా సంసారం విషయంలో ఎరుకలి మౌనికతో తరుచూ జరిగేదని తెలిపారు. చిల్కమర్రిగ్రామం పక్కనగల రాఘవేంద్ర పత్తికంపెనీలో పనికి వెళ్తున్న మౌనికకు అదేకంపెనీలో ఆటోడ్రైవర్‌గా పనిచేసే ఎరుకలి అశోక్‌తో పరిచయం ఏర్పడి, అక్రమసంబంధానికి దారితీసిందని ఏసిపి తెలిపారు. మౌనికభర్త యాదయ్య తరచూ కొడుతున్నాడన్న సమాచారంతో అశోక్,మౌనిక లు కలిసి తమకు అడ్డులేకుండా చేయాలనే ఉద్దేశంతో ఫిబ్రవరి 18వ తేదీన సాయంత్రం ఏడుగంటల సమయంలో అశోక్ మృతుడు యాదయ్యను తన బాబాయి గ్రామమైన రామంజాపూర్‌లో విందు ఉందని వెంట తీసుకువెళ్లాడని, యాదయ్య, మౌనికలను ఆటోలో తీసుకెళ్లిన అశోక్ రాత్రి 11గంటల సమయం లో గూడూరుగ్రామం పెద్దగట్టుతాండ దాటినతర్వాత రోడ్డుపక్కన ఆటోనిలిపి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి బాగా మద్యం తాగించారని, మద్యం తాగిన యాదయ్య నిద్రలోకి జారుకోగానే ఒక వేటకొడవలితో మృతుడి గొంతుకోసి దారుణంగా హత్యచేశారని, అంతేకాకుండా తమవెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను అతడిపైపోసి శవాన్నికాల్చినట్లు ఏసిపి రంగస్వామి తెలిపారు. నేరం జరిగాక ఎరుకలి మౌనిక, అశోక్‌లు పట్టణంలోని అయ్యప్పకాలనీలో ఓ ఇల్లు అద్దెకు తీసుకొని సహజీవనం చేస్తున్నారని ఏసిపి పేర్కొన్నారు. వీరిపై అనుమానం వచ్చిన పోలీసులు దర్యాప్తులోభాగంగా ఏప్రిల్ 23వతేదీన ఇరువురిని షాద్ నగర్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు తడబడి జరిగిన వాస్తవాలను ఒప్పుకున్నట్లు ఏసిపి తెలిపారు. ఈసందర్భంగా ఎక్కడ హత్యచేసి శవాన్నిపాతిపెట్టారో అక్కడికి నేరస్తులను తీసుకెళ్లి వాస్తవాలు తెలుసుకున్నట్లు ఏసిపి తెలిపారు. అప్పటికే శవం పూర్తిగా ఎముకలగూడుగా మిగిలిందని, సదరు ఎముకలను స్వాధీనంచేసుకొని, ఒకఆటో, హత్యకు ఉప యోగించిన వేటకొడవలి, ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు ఏసిపి రంగస్వామి తెలిపారు. అక్రమసంబంధం నేపథ్యంలోనే ఎరుకలి యాదయ్యను దారుణంగా హతమార్చి చంపారని, నిందితులు నేరం ఒప్పుకోవడంతో వారిపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఏసిపి తెలిపారు. ఈకేసులో చాకచక్యంగా పనిచేసిన సిఐ విజయ్‌కుమార్, ఎస్‌ఐ సుశీల, హెడ్‌కానిస్టేబుల్ విజయ భాస్కర్, సిబ్బంది సువర్ణ, నరేందర్, రాజేష్, కరుణాకర్‌లకు తగిన రివార్డు లను ఇప్పించేందుకు పైఅధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఎస్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వీధికుక్కల దాడిలో చిన్నారికి గాయాలు..

**షాద్‌నగర్ రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
రంగారెడ్డిజిల్లా షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులోని ఆర్టీసీ కాలనీలోని మసీదుసమీపంలో వీధికుక్కల బారినపడి చిన్నారి గాయాలపాలైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకివెళ్లితే అదేకాలనీలో నివాసం ఉంటున్న ప్రభుత్వ ఉద్యోగి అయిన నాగరాజుకుమార్తె అయిన అవని(8) ఆరుబయట ఆడుకుంటున్న సమయంలో గుంపుగా వచ్చిన వీధికుక్కలు చిన్నారిపై దాడి చేశాయి. ఈదాడిలో స్వల్పగాయాలతో చిన్నారి బయటపడ్డది. ఇదిచూసిన చుట్టుపక్కల వారు వెంటనే వీధికుక్కలను తరిమికొట్టారు. ఈసందర్భంగా కాలనీలోని ప్రజలు వీధికుక్కల బారినుంచి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికిలేదా..?అంటూ తీవ్రస్థాయిలోవిమర్శించారు. షాద్‌నగర్ మున్సి పల్ అంతంత మాత్రమే చర్యలు చేపడుతుండటంతో వీధికుక్కలస్వైర విహారం రోజురోజుకీ పెరిగిపోతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా వేసవిసెలవులు కావడంతో చిన్నారులు ఆరుబయట ఆడుకోవడం జరుగుతుందని ఇలాంటి సమయాల్లో వీధికుక్కలదాడులు తీవ్రతరం అయ్యే పరిస్థితి ఉందని వారు పేర్కొన్నారు. ఇకనైనా సంబంధిత మున్సిపల్ అధికా రులు స్పందించి వీధికుక్కల బారినుంచి ప్రజలను కాపాడాలని వారు కోరుతున్నారు.

## అనురాగ్ యూనివర్శిటీ అధ్యాపకురాలికి డాక్టరేట్

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 24, ప్రభాత వార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ పరిధిలోని అనురాగ్ యూనివర్శిటీ అధ్యాపకురాలు వై. సౌజన్యకు రొమ్ము క్యాన్సర్ గుర్తింపుకు చేసిన పరిశోధనలో డాక్టరేట్ లభించినట్లు తెలిపారు. యూనివర్శిటీ అధ్యయన కోర్సును అభ్యసించి మెషిన్ లెర్నింగ్ టెక్నిక్‌తో రొమ్ము క్యాన్సర్ గుర్తింపు అంశంపై సౌజన్య చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించినట్లు తెలిపారు. ఐటీ డేన్ పర్యవేక్షణలో పీహెచ్‌డీ చేశారు. ఈనెల19వ తేదిన ఎన్ఐటీ తిరుచిరాపల్లి ప్రొఫెసర్ ఆధ్వర్యంలో జరిగిన వైవా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. ప్రతిభ చూపిన అధ్యాపకురాలుకు డాక్టరేట్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా సౌజన్యను యూనివర్శిటీ సీఈవో పి. నీలిమ, డీన్‌లు, అధ్యాపకులు అభినందించినట్లు తెలిపారు.

## ఆడపిల్ల చదువు అవనికి వెలుగు

**షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్**



ఇంద్రార్చితను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య, బిఆర్ఎస్ నాయకులు

షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్ 24 : ఆడపిల్ల చదువు అవనికి వెలుగులాంటిదని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం పట్టణానికి చెందిన పడుకొనే రాఘవేందర్ రావు, మమత దంపతుల కుమార్తె ఇంద్రార్చితను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు ఇంద్రార్చితను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. కష్టపడి చదివి యుపిఎస్సీలో 739వ ర్యాంకు సాధించి ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకువచ్చారని కొనియాడారు. తల్లిదండ్రుల శ్రమ వృధా కాకుండా పిల్లలు గొప్ప విద్యాధికులైతే కుటుంబానికి, సమాజానికి తద్వారా దేశానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యుగంధర్, మురళీధర్ రెడ్డి, నక్కల వెంకటేష్ గౌడ్, నందకిశోర్, పిల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, గ్రామస్తులు

**జిల్లేడుచౌదరిగూడ, ఏప్రిల్24, ప్రభాతవార్త:** తమ పరిసరాలను పరిశుభ్రంగ ఉంచుకోవడం గ్రామ పంచాయితీలోని ప్రతి ఒక్కరి భాద్యతని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ గ్రామంలోప్రత్యేక గ్రామసభ ఏనిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛత శపథం చేశారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాన్ని గ్రామ ప్రజలే పరిశుభ్రంగ ఉంచుకోవాలని అన్నారు. తమఇళ్ల వద్ద చెత్తచెదారం లేకుండ చూసుకుంటే ఎలాంటి రోగాలు తమదరి చేరవని అన్నారు. వేసవికాలంలో నీటిని వృదా చేయవద్దనితెలిపారు. పంచాయితీ కార్యదర్శి పాండురంగంగౌడ్, గ్రామస్తులు మల్లేష్, వెంకట్‌రాములు, బీమయ్య, రమేష్, రమాదేవి, పావణి, తదితరులు ఉన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

**దుద్యాల్, ఏప్రిల్24, ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టించి పండించిన పంటల ు అమ్ముకునే సమయంలో రైతులు ధాన్యం దళారులకు అమ్ముతుంటారని అలా అమ్ముకుని నష్టపోవద్దని కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్ అన్నారు. మండల పరిధిలోని లగచర్లలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొ నుగోలు కేంద్రాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారులు రైతు పండించిన పంటకు ధర ను ఆశ చూపి తూకంలో మోసం చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొ నుగోలు కేంద్రాల్లో అలాంటిదేమీ ఉండవని వివరించారు. రైతులకు అండగా ప్రభుత్వంముందస్తుగానేవరి కొ నుగోలు కేంద్రాల ు ఏర్పాటు చేసిందన్నారు. ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాల్ రూ.2,320, బి గ్రేడ్ వరి ధాన్యం క్వింటాల్ రూ. 2,300 లకు కొ నుగోలు చేస్తుందన్నారు. వరి కొ నుగోలు కేంద్రాల ు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ జిల్లాప్రధాన కార్యదర్శి మేర్గువెంకటయ్య, లస్మయ్య, రామాంజనేయులు, బాబు, నరసింహులు యాదవ్, కిష్టప్ప పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్



**యాచారం ఏప్రిల్ 24 ప్రభాతవార్త** :భారత దేశంలో రాజ్యాంగా పరిరక్షణ కోసం దేశ సంవిధానాన్ని కాపాడడం కోసం జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆలోచన మేరకు యాచారం మండల పరిధిలోని పలు గ్రామాలలో నంది వనపర్తి, చింతపట్ల, మంతన్ గౌల్లి, కేస్లి తండా గ్రామాల్లో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిదాన్ ఇంచార్జ్ గిరిధర్ రెడ్డి, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీవైస్ఎంపీపీ కొడవకంటి శ్రీనివాస్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్‌చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు అరవింద్ నాయక్, లక్ష్మీపతి గౌడ్, మాజీ సర్పంచ్ సరిత పాండ్రంగారెడ్డి, ముదేల్ల వెంకట్ రెడ్డి, యువత ఉత్సాహంగా ర్యాలి లో పాల్గొని జై కాంగ్రెస్ జై బాపు, భీమ్‌జై, సంవిధాన్ అంటూ నినాదాలు చేశారు. ఆయా గ్రామాల్లో కాంగ్రెస్‌నేతలుకార్యర్తలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేడుకేంద్రప్రభుత్వంరాజ్యాంగాన్ని మరుస్తారనే ఆరోపణలు ఉన్నాయని వాటి వ్యతిరేకించడం కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేపడ తామని హెచ్చరంచారు. భవిష్యత్తులో రాజ్యాంగం సంవిదానంపై ఎలాంటి మార్పులు చేర్పులు చేసే ఆలోచన రాకూడదని వస్తే ప్రజలు అన్ని గమ నిస్తున్నారనిరాబోవు రోజులలో తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు మంకాల దాసు, ముచ్చర్ల సంపత్, నేరె శ్రీశైలం, నెర్రి భాష, సాజిద్, షాహీద్, సుధాకర్, మల్లేపల్లి ప్రభాకర్, ముచ్చార్లవెంకటరమణ, ముచ్చర్ల యాదగిరి, తెలుగుమళ్ళ ప్రశాంత్, నాయకులుకార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీల ధర్నా



కలెక్టరేట్ వద్ద అంగవాడీ టీచర్లు, సిఐటియు నాయకులు పాల్గొని ధర్నా చేసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** అంగన్‌వాడి కేంద్రాలకు మేనెలలో పూర్తి సెలవులు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడి కేంద్రాల టీచర్లు, హెల్పర్లు, ఆ యూనియన్, సిఐటియు నాయకులు కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు, పలువురు సిఐటియు నాయకులు పాల్గొని మే నెలపూర్తిగ కేంద్రాలకు సెలవులు ఇవ్వాలని కోరుతూ ధర్నా చేశారు. అంగన్‌వాడియూనియన్‌మేడ్చల్‌జిల్లా గౌరవాధ్యక్షులు ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రం మే నెలలో ఎండలతీవ్రతో ఆ నెల వ్యాప్తంగా పూర్తి సెలవులు ప్రకటించిందన్నారు.

టీచర్లు, ఆయాలు, పిల్లలు కేంద్రాలకు వెళ్లాలన్నా మే నెలలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని భావించి ఒక నెల పాటు సెలవు ప్రకటించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడ స్పందించి మే నెల వ్యాప్తంగా అంగన్‌వాడి కేంద్రాలకు సెలవులు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. గర్భిణీస్త్రీలు, బాలింతలు, పిల్లలు అంగన్‌వాడి కేంద్రాలకు వెళ్లాలంటే ఎండలు తీవ్రంగా ఉంటాయని వెంటనే సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క కూడ స్పందించి అంగన్‌వాడి కేంద్రాలకు సెలవులు మే నెల రోజులను ఇవ్వాలని అయితే మంత్రి ఆలోచిస్తున్నామని చెప్పారని దాన్ని అమలు చేయాలని కోరారు. అంగన్‌వాడి కేంద్రం వద్ద సౌకర్యాలు కూడ సరిగ్గా ఉండవని ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉన్నికృష్ణన్‌కోరారు. మేనెలను పూర్తిగా సెలవు ప్రకటించాలనికోరారు. ఆతరువాత జిల్లాసంబంధిత అధికారికి వినతి పత్రాన్నిఅందజేశారు. ఆయనతో పాటు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జి. సునీత, కార్యదర్శి బి.శోభారాణి, పలువురుఅంగన్‌వాడియూనియన్ ప్రతినిధులు, సిఐటియు నాయకులు, అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



కొడంగల్‌లో కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేస్తున్న తిరుపతిరెడ్డి

**కొడంగల్, ఏప్రిల్ 24ప్రభాతవార్త:**
పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కొడంగల్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24 మంది లబ్దిదారులకు రూ.24లక్షలకు పైగా ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం పేదింటి అడపడుచుల పెళ్ళిలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో మహిళల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, అలాంటిది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తు వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చి వెంటనే మొట్టమొదటగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం జరిగిందన్నారు. అలాగే గృహజ్యోతి పథకం ద్వారా రూ.500లకే గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అందిస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మరోపక్క దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణాలో రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్న బియ్యం అందిస్తు పేదల కడుపు నింపుతుందన్నారు. అంతేగాక సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ తదితర పథకాలను అమలు చేస్తు అన్ని వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మేన్ రాజేష్‌రెడ్డి, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, మార్కెట్ కమిటీ అధ్యక్షులు అంబయ్యగౌడ్, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, పీసీసీ సభ్యులు ఎండి.యుసుఫ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షులు కొడంగల్ నయ్యూం, యువజన కాంగ్రెస్ కోఆర్డీనేటర్ కృష్ణంరాజు, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, మార్కెట్ కమిటీ డెరెక్టర్ అసీఫ్‌ఖాన్‌లతో పాటు డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ అధికారులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## చలువ చేసే అంబలి కేంద్రాలు ఏర్పాటు

**– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**



**షాద్‌నగర్‌రూరల్, ఏప్రిల్24, ప్రభాత వార్త** : వేసవి కాలంలో ప్రజలకు ఉపయుక్త మైనఅంబలికేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం షాద్‌నగర్‌పట్టణంలోని పరిగిరోడ్డులో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త మంగ మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలికేంద్రాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించి ప్రజలకు అంబలిని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ... వివిధ పనుల నిమిత్తం నిత్యం వందలాది మంది ప్రజలు షాద్‌నగర్ పట్టణ కేంద్రానికి వస్తుంటారని అలాంటి వారిదాహార్థిని తీర్చడానికి కాంగ్రెస్‌కార్య కర్తలు ముందుకు రావడం, అంబలికేంద్రాలు, చలివేంద్రాలు ర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇదే విధంగా ఎడాకాలం పూర్తి అయ్యే వరకు కొనసాగించాలని ఆయన నిర్వహకులకు సూచించారు. అంతకుముందు నిర్వా హకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పార్టీనేతలనుశాలువాలతో ఘనంగా సన్మానించారు. పార్టీనేతలు బాబర్‌ఖాన్, ఎం.డి.ఇబ్రహీం, చెన్నయ్యు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు అండ కళ్యాణ లక్ష్మి



**బొంరాస్‌పేట్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** పేదింటి ఆడపడుచులకు పెద్దన్నల రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అండగా ఉండివారి కళ్యాణానికి కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా చేయూత నందిస్తున్నారని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతి రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వెంకన్న గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 78 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో పేదింటి ఆడపడుచుల పెళ్ళిలకై వారి తల్లిదండ్రులు ఆర్థిక భారం తో కుంగి పోరాదనే గొప్ప మనసుతో సీఎం పెద్దన్నల వారికి ఆర్థిక సహాయం అందిస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాడా ప్రత్యేకాధికారి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నేతలు రాజేష్ రెడ్డి, నర్సింలు గౌడ్, జయకృష్ణ, వెంకట్ రాములు గౌడ్ బలిజ మల్లేష్, కటికే శేఖర్, ఉప్పరి నరేందర్ పాల్గొన్నారు.

## మంచినీటి కొరత లేకుండా చూడాలి



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపిడివో రవిచంద్ర కుమార్ రెడ్డి

**కేశంపేట ఏప్రిల్ 24 ప్రభాతవార్త** : నేషనల్ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం కేశంపేట మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించామని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగా పంచాయతీ కార్య దర్శులకు, మరియు పారిశుద్ధ్య సిబ్బందికి పలు రకాల సూచనలు చేయడం జరిగిందని, వేసవికాలం దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ఎక్కడ కూడా మంచిటి కొరతఉండకుండా చూడాలని, గ్రామాలలో రెగ్యులర్గా శాని టైజేషన్‌చేయాలని గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ కార్మికులు గ్రామాలలో అందుబాటులో ఉండాలని పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ కార్మికులతో ప్రతిజ్ఞ చేయించామని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డిఅన్నారు. కేశంపేట, కాకునూరు, సుందరాపురం, వరికోనాయి పల్లి, గ్రామాలలో గ్రామసభలలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి పాల్గొన్నట్టు తెలిపారు. కాకునూర్ పంచాయతీ కార్యదర్శి రమాదేవి, కాకున ూరు తాజా మాజీ డిప్యూటీ సర్పంచ్ పర్వతాలు, కాంగ్రెస్ సీనియర్ నాయ ుకులు మల్లారెడ్డి, ఎదురె శ్రీశైలం, టేకుల శ్రీనివాస్ ముదిరాజ్, పొన్నడమనో్హర్ గౌడ్, తుమ్మలగోపాల్, ఆంజనేయులు, గణేష్, రఘు, శ్రీను, రామస్వామి ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు వేయించండి



**ఘట్‌కేసర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** పశువులకు వచ్చే గాలి కుంటూ వ్యాధి నివారణకు గాను పశుపోషకులు టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారిణి పద్మిని సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌లో ఆమె గేదెలకు గాలి కుంటు నివారణ టీకాలను వేశారు. పలువురు రైతులకు చెందిన పశువులకు ఆమె సిబ్బందితో కలిసి గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. జ్వరంతో ఎఫ్ఎండి సోకిన గేదెలలో పాల ఉత్పత్తి తగ్గి పోయి రైతులకు ఆర్థికంగా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని మండలంలో మూడు బృందాలుగా సిబ్బంది నెల రోజుల పాటు పశువులకు, మేకలు, గొర్రెలకు టీకాలు వేస్తున్నామని ఆమె తెలిపారు.

# షాద్‌నగర్‌కే ఇంద్రార్చిత గర్వకారణం

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



ఇంద్రార్చితను సన్మానించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్24:** : ఎంతో కష్టపడి కన్న తల్లిదండ్రులకు, పుట్టి పెరిగిన ప్రాంతానికి గొప్ప పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం కన్నా అదృష్టంఏముంటుందని షాద్‌నగర్ ఎమ్మెల్యేవీర్లపల్లి శంకర్ అన్నారు. యుపీఎస్సీ ఫలితాల్లో735వ ర్యాంకు సాధించిన పట్టణానికి చెందిన రాఘ వేందర్ రావు, మమతల కుమార్తె ఇంద్రార్చితను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ విజయ్‌కుమార్ రెడ్డి, తదితర స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంద్రార్చితను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంద్రార్చిత యుపీఎస్సీలో ర్యాంకు సాధించి ఈ ప్రాంతానికి గొప్ప పేరు తీసుకురావడం సంతోషంగా ఉందని, కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించిందని కొనియాడారు. ప్రభుత్వం ఉన్నత విద్యా ప్రమాణాల కోసం కృషి చేస్తుందని, చదువులకు పెద్దపీట వేసిందని, విదేశీ విద్యను అభ్యసించే పేదలకు సైతం సాయం చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా పిల్లల చదువులతో ఆటలాడుకున్నారని విమర్శించారు. ఇంద్రార్చిత కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా కలుసుకొని వారిని సన్మానించారు.

**ఫెయిల్యూర్ చూసి సక్సెస్ సాధించా – ఇంద్రార్చిత**

ఈ సందర్భంగా ఇంద్రార్చిత మీడియాతో మాట్లాడుతూ ముందు ఫెయిల్యూర్ చూశానని, బాగా కష్టపడి ఎంతో పట్టుదలతో యుపిఎస్సీలో విజయం సాధించినట్లు తెలిపారు. ఆరుసార్లు ప్రయత్నించారనని, చివరగా విజయం సాధించినట్లు తెలిపారు. తనకు మద్దతుగా నిలిచిన తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, తనకు విద్యనేర్పిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రఘు నాయక్, అగ్గనూరు బస్వం, ఇబ్రహీం, శ్రీశైలం గౌడ్, జితేందరన రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మురళీమోహన్ (అప్పి), పెంటయ్య, మాధవులు యాదవ్, రాజు నాయక్, పులిమామిడి రాజేష్ గౌడ్, జాంగారి రవి, ఖదీర్, గోపాల్ నాయక్, నడికూడ యాదగిరి యాదవ్, మధురాపూర్ శ్రీనివాస్, జయప్రకాష్, అర్జున్ లక్ష్మణ్, ప్రవీణ్, డాకం మనీష్, జగదీష్, మార్గం రాజేష్, ఆర్ శ్రీకాంత్, గంగనమోని సత్తయ్య, రమేష్, మహబూబ్, మల్లేష్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొనారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న తిరుపతిరెడ్డి

**దుద్యాల్, ఏప్రిల్24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందినలబ్ధిదారులకు కాంగ్రెస్‌నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి గురువారం కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చెక్కులు పంపిణీ చేశారు. కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు పేదల పెళ్లికి కళ్యాణ లక్ష్మి పథకం ఎంతగానో ఆసరాగా నిలుస్తుందని అన్నారు. ప్రతిఇంటిలో పెళ్లి చేసుకునే వారికి ప్రోత్సాహకంగా రూ. 1,00,116 లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మండలంలో 36మందిలబ్ధిదారులకురూ.36,04,176 లు అందించారు. కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ కిషన్, ఎంపీడీవో మహేష్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ వీరేష్ బాబు, ఎంపీఓ సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, దుద్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అవుటి శేఖర్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ ఖలీల్ పాషా, యాదవ సంఘం మండల అధ్యక్షుడు నరసింహులు, నాయకులు ఖాజ, శ్రీశైలం, కృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పిఎస్ఎస్ చైర్మన్ ధామోదర్‌రెడ్డి

**జిల్లేడుచౌదరిగూడ, ఏప్రిల్24, ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో గురువారం వంరి కొనుగోలు కేంద్రాన్ని పీఎసీఎస్ చైర్మన్ చిట్టెం ధామోదర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రైవేటు వ్యక్తులకు దాన్యాన్ని అమ్ముకుని మోపపోవద్దని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమె తమ దాన్యాన్ని విక్రయించాలని పెర్కోన్నారు. ప్రభుత్వం రైతులకు అదనం రూ.500బోనస్ ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు. కృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, పురుశోత్తంరెడ్డి, అంజనేయులు, జబ్బార్, చందునాయక్, రామకృష్ణ, రాంచంద్రయ్య, మైమూద్ తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం



చిట్లపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబిస్తున్న నాయకులు

**కొడంగల్, ఏప్రిల్ 24ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం విక్రయాల్లో దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ మద్దతు ధరతో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని పీఏసీఎస్ అధ్యక్షులుకట్కంశివకుమార్‌గుప్త, మార్కెట్‌కమిటీ చైర్మేన్ అంబయ్యగౌడ్. కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ అన్నారు. గురువారం కొడంగల్ మండలంలోని చిట్లపల్లి, అంగడిరైచూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంబించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టడి పండించిన ధాన్యాన్ని మద్య దళారులను ఆశ్రయించి రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే వడ్లను అమ్ముకోవాలని సూచించారు. ధాన్యాన్ని విక్రయించిన వెంబడే రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్




చలివేంద్ర కేంద్రంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్24** :షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో పట్టణానికి కాంగ్రెస్ నాయకుడు మంగ అశోక్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన అంబలి కేంద్రం, చలివేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం సాధారణ ఉష్ణోగ్రత కంటే రెండు మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, వివిధ పనులపై గ్రామాల నుండి పట్టణానికి వచ్చే ప్రజలు చాలా మంది ఆర్థిక స్థోమత లేని కారణంగా ఇలాంటి చలివేంద్రాలు, అంబలి కేంద్రాలను ఆశ్రయిస్తుంటారని, అలాంటి వారు ఈ అంబలి తాగి ఉపశమనం పొందుతారని అన్నారు. ఈ అంబలి శరీరానికి ఒక ఔషధంగా పనిచేస్తుందనే విషయం మనందరికీ తెలుసునని, ఇలాంటి మంచి పనులకు కార్యకర్తలు ముందుకు వచ్చి పట్టణంలోని ప్రతి సెంటర్‌లో ఏర్పాటు చేయాలని కోరారు.

ఎండాకాలం మరోరెండు నెలల పాటు ఉండనున్న నేపథ్యంలో ఇలాంటి అంబలి, చలివేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దాతలు ముందుకు వచ్చి ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. అంబలి కేంద్రం, చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి నిర్వాహకుడు మంగ అశోక్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకులు బాబర్‌ఖాన్, డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, ఇబ్రహీం, రఘు, అగ్గనూరు బసవేశ్వర్, మంగ మధు ముదిరాజ్, ఖదీర్, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తిభావం కలిగి ఉండాలి

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**



ప్రత్యేక పూజల్లో చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య

**నవాబుపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు విధిగా భక్తిభావాన్ని కలిగి ఉండాలని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లిలో కొలువుదీరిన నంబిగురుస్వామి అధ్యయనోత్సవాల్లో ఆయన గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతియేటా నిర్వహించే ఈ ఉత్సవాలను వైభవంగా నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. సమష్టి కృషితో ఉత్సవాలు నిర్వహించడంతో గ్రామాల్లో ఐక్యత ఏర్పడుతుందని చెప్పారు. ఇదేస్ఫూర్తి కొసాగించాలని పిలుపునిచ్చారు. ఈనెల 21నుండి ఆరాధన, తోళ్ళకోత్సవం, తీర్థప్రసాద వితరణతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. 22న మంగళవారం నవమి అధ్యయనోత్సవం,ద్రావిడవేదపారాయణము, ఆరాధన, విష్ణుసహస్రనామపారాయణం తీర్థప్రసాద వితరణ, 23న బుధవారం దశమి శ్రీనమ్మాళ్వార్ల వైకుంఠోత్సవం, గరుడసేవోత్సవం, చిట్టిగిద్దగ్రామం నుండి బయలుదేరి నవాబుపేట, ఎత్రాజ్‌పల్లి, మీదుగా తిమ్మారెడ్డిపల్లి మఠంలోనికి చేరుకుంది. 24 గురువారం ఏకాదశి తిమ్మారెడ్డిపల్లి మంటపంలో ఆరాధన తీర్థప్రసాదము భక్తులచేత యథాశక్తి అన్నదానం, 25న గరుడసేవ మఠంనుండి బయలుదేరి చిట్టిగిద్దగ్రామానికి చేరుకోవడంతో ఉత్సవాలు ముగుస్తాయి. ప్రతిష్ఠాత్మకమైన ఈ ఉత్సవాల్లో పరిసరగ్రామాల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కాలే యాదయ్యతో పాటు పిఏసిఎస్ చైర్మన్ పోలీసు రాంరెడ్డి, ఏఎంసి చర్మన్ గీతాసింగ్, మాజీ జడ్పిటిసి జయమ్మ మాజీ ఎంపిటిసి పద్మానాగిరెడ్డి, సీనియర్ నాయకులు కందాడ నాగిరెడ్డి, సామ వెంకట్‌రెడ్డి, దర్మయ్య, రవికాంత్, ఏఎంసి డైరెక్టర్లు నర్సింహరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, వెంకటేశ్, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యం

**-ఏఎంసి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి**




మాట్లాడుతున్న వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని కోటపల్లి మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ఐకెపి భవనంలో నిర్వహించిన మహిళాపరస్పర సహాయసహకార పొదుపుసమాఖ్య సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వయం సహాయక గ్రూపుల ద్వారా రుణాలు తీసుకొని వ్యాపారరంగంలో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళలు తలచుకుంటే ఏదైనా అవలీలగా చేయగలరని, మహిళాసాధికారతతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే ప్రపంచం అభివృద్ధి చెందుతుందని, వారి ఆర్థిక సాధికారత వృద్ధికి ఆజ్యంపోస్తుందని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌లో మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, 200యూనిట్ల వరకు ఉచితవిద్యుత్ తదితర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. రాబోయే రోజులలో మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్‌ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్, డిపిఎం వీరయ్య, ఏపిఎం బాలయ్య, మండల అధ్యక్షురాలు అండాలమ్మ, కార్యదర్శి అక్షయ, సహాయకార్యదర్శి పద్మమ్మ, కోశాధికారి యశోదా పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రదాడి హేయమైనచర్య



ఘట్‌కేసర్‌లో కొవొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై తీవ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్య అని మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ గ్రంధాలయ ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు బిజెపి నాయకులు రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లరిబ్బన్‌ను ధరించి నినాదాలు చేస్తూ ఎదులాబాద్ రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తావరకు క్యాండిల్‌ర్యాలీ జరిపారు. పహల్గామ్‌లో ఉగ్రదాడి దేశ ఆత్మపై జరిగిందని, మతాన్ని ఆధారంగా చేసుకొని అమాయకులపై ఉగ్రవాదులు దాడి చేయడం మానవ సమాజాన్ని తలదించేలా చేసిందని మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈచర్యతో కశ్మీర్‌లో అభివృద్ధి ఆడ్డుకోవాలని ఉగ్రవాదులు కుట్ర చేసి దాడికి తెగబడ్డారని పేర్కొన్నారు. దేశప్రజల మనోధైర్యాన్ని కుదింప చేయలేవని భారతీయులందరూ శాంతి, ఐక్యత, భద్రతకు ప్రాధాన్యత ఇస్తారని ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశాన్ని ఉగ్రవాదం నుంచి రక్షించేందుకు అని చర్యలు తీసుకుంటుందని భద్రతా దళాలు, సైనిక బలగాలు కశ్మీర్‌లో గట్టి నిఘా పెట్టి దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకొని శిక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర, జిల్లా, మున్సిపల్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెక్స్‌అకాడమీ ద్వారా ఉచిత కంప్యూటర్ కోర్సులు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ మథర్‌థెరిస్సా ఫార్మసీ కళాశాలలో టెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ కోర్సులు అందిస్తున్నామని ప్రిన్సిపాల్ పూర్ణ అరవింద్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ స్కాలర్ షిప్ పరీక్ష నిర్వహించగా విజయం సాధించిన విద్యార్థులకు కోర్సులు అందిస్తామని తెలిపారు. టెక్స్‌అకాడమీ స్కాలర్‌షిప్ పరీక్షలో విజయం సాధించిన ఎం.సూరజ్‌గౌడ్, బి.వినయ్‌కుమార్, జి.మాచ్యగిరిలను అభినందించారు. కోర్సులు, ప్లేస్‌మెంట్ అందించే విద్యార్థులకు కోర్సులు దోహదపడతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాంచందర్, ఫార్మసీ విభాగాధిపతి డాక్టర్ దేవరరాజ్‌కుమార్, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్‌దాస్, అధ్యాపకులు రాజశేఖర్, శాలిని, బాంధవి, శ్రావ్య, విజయ్‌కుమార్, విద్యార్థులు అనిష్‌రెడ్డి, చంద్రకాంత్, సంతోష్, శిరీష, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం పోసే కనిపించే దేవుడు వైద్యుడు మాత్రమే

**-తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**



సర్టిఫికెట్‌లను అందజేస్తున్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, పట్నం మహేందర్‌రెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
వైద్యవృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రాణం పోసేది కనిపించే దేవుడు వైద్యుడు మాత్రమేనని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి వైద్య కళాశాల మొదటి స్నాతకోత్సవంను గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో వైద్యవిద్యను పూర్తిచేసుకున్నవిద్యార్థులకు ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డితో కలిసి వైద్య పట్టాలను అందజేశారు. ఈసందర్భంగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో వైద్యరంగంలో ఆపార అవకాశాలున్నాయని, ప్రతి 1000మందికి ఒకడాక్టర్ ఉండాలని, గతంలో ఏదైనా పెద్ద జబ్బులు వస్తే చికిత్స కోసం ఆమెరికా వెళ్లి చికిత్స చేసుకునే వాళ్లమని, ప్రస్తుతం అంతర్జాతీయస్థాయిలో ఆసుపత్రులు వెలిశాయన్నారు. హైదరాబాద్‌నగరంలో ప్రపంచస్థాయి అసుపత్రులున్నాయని,విదేశాలనుండిభారతదేశానికి చికిత్సకోసం వస్తున్నారన్నారు. వైద్యుల వద్దకు మాత్రమే పేషెంట్స్ వెళుతుంటారని, వైద్య వృత్తిని పవిత్రంగా బావించాలన్నారు. నిరుపేద ప్రజలకు సేవలందించే అవకాశంవస్తే సేవలు చేయాలన్నారు. రోగులకు సేవాభావంతో వైద్యం చేయాలన్నారు. పేదలపట్ల మానవతాదృక్పథంతో ఉండాలని, రోగులకు ధైర్యంచెప్తూ చికిత్సను చేయాలన్నారు. ప్రతి రంగంలో పోటీ వాతావరణం ఉన్నట్లే వైద్యరంగంలో కూడ ఉంటుందని, వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలు వచ్చాయని, నూతనంగా మెడిసిన్స్ కనుగొంటున్నారన్నారు. పోటీని తట్టుకునేందుకు వైద్యులు నూతనంగా రోగులకు సేవలు చేయాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం వైద్య, ఆరోగ్యరంగానికి అధికంగా ప్రాముఖ్యతను ఇస్తుందన్నారు. వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ రాష్ట్రంలో పేదలకు మెరుగైనవైద్యసేవలు అందించడానికి విశేషంగా పాటుపడుతున్నారన్నారు. పేదలకు ఉచితంగా కార్పొరేట్‌వైద్యం అందించడానికి మాజీ సిఎం స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంను తీసుకువచ్చి లక్షలాధి మందికి వైద్యంను అందించారన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింది ఉచితచికిత్స పరిమితిని రూ.5 లక్షల నుండి 10 లక్షలకు పెంచామన్నారు. నూతనంగా 8 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. రాష్ట్రంలో ఎంబిబిఎస్ సీట్లు 4090కి పెరిగిందన్నారు. రాష్ట్రంలో నూతనంగా మరో 16నర్సింగ్ కళాశాలను మంజూరు చేశామని, 1400సీట్ల నుండి 2360 సీట్లకు పెంచామన్నారు. రాష్ట్రంలో నూతనంగా 28పారామెడికల్ కాలేజీలను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. రూ. 2వేల700కోట్లతో ఉస్మానియా అసుపత్రికి నూతన భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలు అత్యవసర పరిస్థితుల్లో బాధితుల ప్రాణాలు కాపాడుకునేందుకు రాష్ట్ర జాతీయ రహదారులపై ప్రతి 30కిలోమీటర్‌లకు ఒకటి చొప్పున ట్రామా కేర్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రణాళికలను తయారు చేసిందన్నారు.ప్రతి జిల్లాకో సెంట్రల్ మెడికల్‌స్టోర్‌లను ఏర్పాటు చేశామన్నారు. డా.పట్నం మహేందర్‌రెడ్డి రాజకీయాలలో ఉంటూ ప్రతినిధిగా ప్రజలకు సేవలు అందించడంతో పాటుగా మెడికల్ కాలేజీ స్థాపించి వైద్యులను తయారు చేస్తున్నారు. వైద్యకాలేజీతోపాటు 1200 బెడ్ ఆసుపత్రిని కూడ నడిపిస్తు పేదలకు వైద్య సేవలు అందిస్తున్నందుకు ఆయనను అభినందిస్తున్నానన్నారు. ఎంబిబిఎస్ పట్టాను అందుకున్న వైద్యవృత్తిలో మంచి పేరుప్రఖ్యాతలు తెచ్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, కళాశాల చైర్మన్ వరదారెడ్డి, కళాశాల డైరెక్టర్ తిరుపతిరెడ్డి, కార్యదర్శి సంతోష్‌రెడ్డి, పివి సత్యనారాయణ, జోయరాణి పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను గాలికి వదిలేశారు

**-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్**




మహాసభలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్

**షాద్‌నగర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో ఆయా ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను గాలికి వదిలేశాయని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్ ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా 26వ మహాసభలను షాద్‌నగర్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించారు.

ఈ మహాసభలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్ హాజరై మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970లో కేరళలోని తిరువనంతపురంలో డిసెంబర్‌లో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం అనే లక్ష్యాన్ని పెట్టుకొని అధ్యయనం పోరాటం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదాలతో ముందుకు సాగుతుందని, ఎస్ఎఫ్ఐ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అనేక విద్యార్థి సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిస్తుందని, విద్యావ్యవస్థను గాలికి వదిలేసిందని, నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద కోట్ల రూపాయలు ఫీజుల రూపంలో దండుకుంటున్న పరిస్థితి నెలకొందని, కానీ ప్రభుత్వం ఈ కార్పొరేట్ సంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానం వల్ల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతందని, ఈ నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా 21 మందితో నూతన జిల్లా కమిటీని, 9 మందితో కార్యదర్శి వర్గం ఎన్నుకున్నట్లు రజనీకాంత్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కేవై ప్రణయ్, బి.శంకర్, ఉపాధ్యక్షులుగా మస్కు చరణ్, వడ్ల శ్రీకాంత్, గుండె శివ, ఏర్పుల తరంగ్, సహాయ కార్యదర్శిగా అరుణ్, మద్దెల శ్రీకాంత్, మీసాల స్టాలిన్, జిల్లా కమిటీ సభ్యులుగా బి.వంశీ, శ్రీనివాస్, విప్లవ కుమార్, తనీష్, ప్రణవ్, శివ, తరుణ్, రాము, చరణ్, తదితరులు ఎంపికైనట్లు తెలిపారు.

## కెపిఆర్ఐటి ఆరోహణకు విసికి ఆహ్వానం

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాలలో జరిగే ఆరోహణ-2025 కార్యక్రమానికి విచ్చేచాలని హైదరాబాద్ జెఎన్‌టియు ఉపకులపతి తాడికొండ కిషన్‌కుమార్‌రెడ్డిని ఆహ్వానించారు. కేపీఆర్ఐటీ వైఎస్‌చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, డైరెక్టర్ బి.సుధీర్‌ప్రేంకుమార్‌లు జెఎన్‌టియు వీసీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. మే 8, 9 తేదీలలో జరిగే ఆరోహణ-2025 కార్యక్రమంలో విద్యా, సాంకేతిక రంగాల్లో విద్యార్థులకు ప్రతిభ ప్రదర్శించేందుకు వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

## ఎర్రరాయి తవ్వకాలపై మైన్స్ అధికారుల దాడులు

**వార్త ప్రభావం**

-తవ్వకాల కోసం ఉపయోగిస్తున్న బ్లేడ్లు స్వాధీనం
-అనుమతులు లేకుండా తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవు
-మైన్స్ ఏడి సత్యనారాయణ



మిషన్లను పరిశీలిస్తున్న మైన్స్‌శాఖ అధికారులు

**పెద్దేముల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
అనుమతులు లేకుండా ఎర్రరాయి తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవని మైన్స్ ఏడి సత్యనారాయణ హెచ్చరించారు. పెద్దేముల్ మండలం పాషపూర్,రాంసింగ్‌తాండా పరిధిలోని సర్వేనెంబర్ 41,42లో అనుమతులు లేకుండా ఎర్రరాయి తవ్వకాలుచేపట్టి అక్రమరవాణా చేస్తున్నారు. అనుమతులు లేకుండా ఎర్రరాయి అక్రమదందా అనే శీర్షిక వార్త దినపత్రికలో మంగళవారం ప్రచురితమైంది. స్పందించిన మైన్స్‌శాఖ అధికారులు గురువారం పాషపూర్, రాంసింగ్‌తాండా శివారులోని సర్వేనెంబర్ 41, 42ను సందర్శించి ఎర్రరాయి తవ్వకాలను పరిశీలించారు. అనుమతులు లేకుండా ఎర్రరాయి తవ్వకాలు జరుపుతుండడం వాస్తవమేనని, ఎర్రరాయి తవ్వకాల కోసం ఉపయోగిస్తున్న మిషన్ల బ్లేడ్లను స్వాధీనంచేసుకున్నారు. ఈసందర్భంగా ఏడి సత్యనారాయణ మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమరవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్వేనెంబర్ 41,42లో లావణిపట్టా కలిగిన పట్టాదారులను శుక్రవారం మైన్స్ కార్యాలయానికి రావాలని అన్నారు. అనుమతులు లేని అక్రమతవ్వకాలపై దాడులు జరిపినవారిలో మైన్స్ ఏడితోపాటు ఏజి నాగరాజు, ఆర్ఐ సరళ తదితరులు ఉన్నారు.

## సాఫ్ట్‌స్కిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై శిక్షణ

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:**
మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ పూర్తిచేసిన లేదా తృతీయ సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులకోసం సాఫ్ట్ స్కిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంశాలపై ఐదు రోజులపాటు నిర్వహించబోయే ఉద్యోగ కల్పన శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ డా. హుస్సేన్ మాట్లాడుతూ, ఈ శిక్షణా కార్యక్రమాన్ని మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన యువత దీనికి అర్హులని, శిక్షణ పూర్తైన తర్వాత వార్షికంగా రూ. 2 నుండి 3 లక్షల ప్యాకేజీతో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమం మే 2 నుండి 6వ తేదీ వరకు, ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం జరుగు తుంది. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ తరఫున శిక్షణ మేనేజర్ సుజన్ తరగతుల నిర్వహణ, ఉద్యోగావకాశాలపై సమగ్ర సమాచారం అందించారు. శిక్షణకు సమన్వయకర్తలుగా కళాశాల కంప్యూటర్ సైన్స్‌విభాగ అధ్యాపకులు కాశీ విశ్వనాథ్, నరేష్‌గౌడ్, చంద్రశేఖర్, నిదర్శిని వ్యవహరిస్తున్నారు.

# ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌కు బుద్ధిచెప్పాలి

-షాద్‌నగర్ హిందూ ఐక్యవేదిక హెచ్చరిక, పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా భారీ ర్యాలీ
-పాకిస్తాన్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల సంఘీభావం



షాద్‌నగర్‌లో దిష్టిబొమ్మ దగ్దం చేస్తున్న హిందూ ఐక్యవేదిక నాయకులు

**షాద్‌నగర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
దేశంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌కు కేంద్ర ప్రభుత్వం బుద్ధి చెప్పాలని షాద్‌నగర్ హిందూ ఐక్యవేదిక నాయకులు అన్నారు. పహిల్‌గామ్ ఘటనపై స్థానిక హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం కన్యకాపరమేశ్వరి దేవాలయం మెయిన్‌రోడ్డు మీదుగా రెవెన్యూ కార్యాలయానికి భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ చౌరస్తాలో పాకిస్థాన్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విశ్వహిందూ పరిషత్ మఠం రాజయ్య, నాగిళ్ల ప్రభాకర్, గూడెం రాజేష్, గుడాల రమేష్, పేట వంశీ, మహేష్ ఆధ్వర్యంలో ఈ నిరసన ర్యాలీ నిర్వహించారు. హిందూ ఐక్యవేదిక నాయకులు చెట్ల వెంకటేష్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళిగా ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌కు బుద్ధి చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కుహానా సెక్యులర్ వాదులు కళ్లు తెరిచి నిజమైన టెర్రరిస్టులను గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా బీసీ సేన మహిళా నాయకురాలు జయ శ్రీకాంత్ మాట్లాడుతూ హిందూ దేశ మహిళలు ఉమ్మివేస్తే అందులో మొత్తం పాకిస్థాన్ కొట్టుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ యూనియన్ నాయకులు చందులాల్, కిరణ్‌కుమార్, బీజేపీ నాయకులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, హరిభూషణ్, కాసోజు శివ, వంశీ, మల్చలం మురళీ, పసుపుల ప్రశాంత్, బీఆర్ఎస్ నాయకులు కొందూటి నరేందర్, బచ్చలి నరసింహ్మ, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ నర్వ, ప్రభాకర్ గౌడ్, మంగు మోహన్ రావు, మనోహర్ రెడ్డి, మణికంఠ, మాధవ్ రెడ్డి, జమల్‌పూర్ చందు, శేఖరప్ప, భాగ్యలక్ష్మీ, విజయలక్ష్మీ, వరలక్ష్మీ, సేవిక సమితి నాయకులు క్యామ మహేష్, రాజు, రాఘవేంద్ర, అజయ్, ఆర్కే విజయ్, మార్వాడి మంచ్ నాయకులు జగదీష్, కృష్ణ, గజేందర్, రాజు, ప్రమోద్, కపలన, ఓం ప్రకాశ్, భరత్, శుభమ్, పవన్, మహేందర్, వ్యాపారులు నాగిళ్ల భవానీశంకర్, పెద్ది రాంమోహన్, నాగిళ్ల కిశోర్, దండు వాసు, మదుసూదన్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ క్యాండిల్ ర్యాలీ



క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న సీనియర్ సిటిజన్స్

**మేడ్చల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి గౌడవెల్లి గ్రామ శివారులోని సాకెత్ ప్రణామంలోని సీనియర్ సిటిజన్స్ నల్లబ్యాడ్జీల దరించి గురువారం సాయంత్రం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాణాలు కోల్పొయిన వారికి సంతాపం తెలియజేసి అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనవిజ్ఞాన వేదిక నాయకుడు వరప్రసాదరావు మాట్లాడుతూ పహల్గామ్ దాడికి పాల్పడిన వారికి పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దారుణమైన నేరాలకు పాల్పడినవారు దేశానికి శత్రువులని, ఈ విషాత సమయంలో ఉగ్రవాద శక్తులకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు కాశ్మీర్ ప్రజలకు బాసటగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో అపార్మెంట్ మాజీ అధ్యక్షుడు భక్తవత్సలరావు, ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యదర్శి వల్లబేంద్రరెడ్డి, కోఆపరేటివ్ సొసైటీ ట్రేజరర్ శషసాయి, కుమారస్వామి, నిర్మల, చంద్రకాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ వర్ధంతి సందర్భంగా అనాథాశ్రమంలో నిత్యావసర సరుకుల పంపిణీ

**శామీర్‌పేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
శామీర్‌పేట గ్రామ మాజీ సర్పంచు స్వర్గీయ బత్తుల రామరాజుయాదవ్ 17వ వర్ధంతిని పురస్కరించుకుని మాతృశ్రీ అనాథ ఆశ్రమంలో అనాథ వృద్ధుల, పిల్లలకోసం ఉచితంగా బియ్యం, నిత్యావసరసరుకులు, పండ్లు ఆయనకుమారుడు మాజీసర్పంచు బి.కిషోర్‌యాదవ్, కుటుంబసభ్యులు, పలువురునాయకులు పాల్గొని పంపిణీచేశారు. ఈసందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శామీర్‌పేట గ్రామాభివృద్ధి కోసం స్వర్గీయ రామరాజుయాదవ్ అందించిన సేవలను స్మరించారు. ఈకార్యక్రమంలో కుమారులు గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, బి.కిరణ్‌యాదవ్, నాయకులు ఎండి అఫ్జల్ ఖాన్, ఎండి ముజీబుద్దీన్, చాంద్‌పాష, షపియోద్దీన్, వి.అశోక్, మాజీ ఎంపిటిసి డి.సాయిబాబు, బి.ప్రభాకర్‌యాదవ్, బుచ్చిబాబు, నర్సింగ్, వెంకటేశ్, మహేందర్, ప్రభాకర్, బి.నర్సింగ్‌రావు, పవన్‌ముదిరాజ్, పలువురు పాల్గొన్నారు.

## బషీరాబాద్ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు

-మైల్వార్‌లో పురుగుల మందు సేవించిన నేత
-పార్టీ సమావేశంలో మాట్లాడనివ్వలేదని మనస్తాపం
-మెరుగైన వైద్యం కోసం వికారాబాద్ తరలింపు

**తాండూరు టౌన్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలంలోని కాంగ్రెస్ పార్టీలో విభేదాలు బహిర్గతమయ్యాయి. అధికార పార్టీలోని కొందరి నేతల వల్ల మనస్థాపం చెందిన ఓ నేత పురుగుల మందు సేవించినట్లు బాధిత కుటుంబీకులు తెలిపారు. గురువారం బషీరాబాద్ మండలంలో ఎమ్మెల్యే పర్యటన తరువాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. . బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామానికి చెందిన బిచ్చిరెడ్డి గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉండగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి పార్టీలో ఎమ్మెల్యేతో పాటు పార్టీ నేతలతో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. గత కొన్ని రోజులుగా గ్రామానికి చెందిన వ్యక్తితో పాటు మండలంలో కీలక నేతగా ఉన్న మరొకరు తన ఎదుగుదలకు అడ్డం పడుతున్నట్లు బిచ్చిరెడ్డి విమర్శించారు. గురువారం మండలంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పర్యటించారు. గ్రామంలో కూడా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బుచ్చిరెడ్డి కూడా హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే సమక్షంలో మాట్లాడుతుండగా ఓ నేత అడ్డం చెబుతూ తానే మైకులో మాట్లాడడం ప్రారంభించారు. దీంతో బెచ్చిరెడ్డి మనస్థాపం చెందారు. సమావేశం తరువాత ఇంటికి వెళ్లి పురుగుల మందు సేవించారు. గమనించిన కుటుంభీకులు తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం వికారాబాద్ తరలించారు. ఈక్రమంలో బుచ్చిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు వేయించే విషయంలో గ్రామానికి చెందిన సతీష్, బుచ్చిరెడ్డిల మద్య వాగ్వివాదం జరిగినట్లు తెలిసింది. ఈ సంఘటన బషీరాబాద్ మండలంలో కలకలం రేపింది. ఈ సంఘటన కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

## ప్రైమ్‌లాండ్ వెంచర్‌లో వివాదస్పద స్థలం హైడ్రా పరిశీలన



ప్రైమ్‌లాండ్ వెంచర్‌ను పరిశీలిస్తున్న హైడ్రా అధికారులు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ ప్రైమ్‌లాండ్ వెంచర్‌లోని వివాదాస్పద నర్సరీ స్థలాన్ని గురువారం హైడ్రా అధికారులు పరిశీలించారు. మున్సిపల్ ఏర్పాటు చేసిన ప్రభుత్వ సీలింగ్ భూమిలో నర్సరీ స్థలాన్ని కందకట్ల మాధవరెడ్డి వెంచర్‌లో వదిలిపెట్టిన డెలిటెడ్ లాండ్ అంటూ రిజిస్ట్రేషన్ చేయించుకొని తన పేరుతో బోర్డు రాసుకొని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలయ్యయాదవ్ హైడ్రా కమీషనర్‌కు, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈమేరకు హైడ్రా ఇన్‌స్పెక్టర్ సైదులు, తహసీల్దార్ హేమమాలిని, ఘట్‌కేసర్ గిర్దావర్ సాయిరాంలు వివాదాస్పద స్థలాన్ని పరిశీలించి రికార్డులను చూసారు. సర్వేనంబర్ 127/బి లోని 1-39 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిలో మున్సిపల్ నుంచి నిధులు వెచ్చింది నర్సరీ ఏర్పాటుచేసి మొక్కలు పెంచుతున్నారని తెలిపారు. హైడ్రా అధికారులు భూమి స్వభావం, విస్తీర్ణం, వెంచర్‌లో పార్కు స్థలం, డెలిటెడ్ లాండ్, సీలింగా కాదా అనే విషయాలను మున్సిపల్ రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## ఉగ్రవాదాన్ని అరికట్టడంలో కేంద్రం వైఫల్యం

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
దేశంలో తీవ్రవాద కార్యకలాపాలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సిపిఎం నాయకులు చింతల యాదయ్య, సబితలు విమర్శించారు. ఘట్‌కేసర్ పట్టణంలో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు పర్యాటకులను కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో నినాదాలు చేస్తూ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు యాదగిరి, అలివేల, దాస్, ప్రవీణ్, సుజాత, లలిత, జగన్, జంగయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.